క్లుప్తంగా

నేడు ద్విచక్ర వాహనాల వేలం

ఓడీ చెరువు: మండలంలో అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలకు శుక్రవారం ఉదయం 10 గంటలకు నల్లమాడ సీఐ నిరంజన్‌రెడ్డి పర్యవేక్షణలో స్థానిక పోలీసు స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ గోపి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ముందస్తు ధరావత్తు కింద రూ. 2 వేలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి

అమడగూరు: గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా ఇంటి భవనాన్ని నిర్మించుకోవాలంటే సంబంధిత గ్రామ సచివాలయాల్లో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఎంపీడీఓ నసీమా గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 3 అంతస్తుల భవనం లోపు, అలాగే 7.5 సెంట్ల స్థలం లోపు ఇంటి నిర్మాణాలకు గ్రామ సచివాలయాల్లోనే అనుమతి తీసుకున్నా సరిపోతుందన్నారు. ఆ పరిమితి దాటి భవనాలను నిర్మించుకోవాలనుకుంటే తప్పకుండా పుట్టపర్తి పుడా నగర అభివృద్ధి కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న సుప్రియ

ధర్మవరం: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బాబు గత నెల 29న గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో గురువారం సాయంత్రం మృతుడి ఇద్దరు కుమార్తెలకు రూ.లక్ష నగదును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి సతీమణి సుప్రియ అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, బ్రహ్మయ్య ఉన్నారు.

ధర్మవరం అర్బన్: తిప్పేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి సుప్రియ గురువారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు.

డ్రైనేజీ మెరుగుకు చర్యలు

పుట్టపర్తి టౌన్: మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థకు మెరుగుకు చర్యలు తీసుకొంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ 2వ వార్డులో మరమ్మతులో ఉన్న డ్రైనేజీని అధికారులతో కలసి పరిశీలించారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థతో పాటు తాగునీరు, వీధిలైట్ల ఏర్పాటు తదితర వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ తిప్పన్న కౌన్సిలర్లు చెరువు భాస్కర్‌రెడ్డి, సాయిగీత, నాయకులు రమణ, కడపరాజ తదితరులు పాల్గొన్నారు.

సానేవారిపల్లిలో పొలంబడి

ముదిగుబ్బ: మండల పరిధిలోని సానేవారిపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయాధికారులు పొలంబడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు అధ్యక్షుడు రమణారెడ్డి హాజరయ్యారు. రబీలో ఈ–క్రాప్ నమోదు, ఈ–కేవైసీ, డ్రిప్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ పరికరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ సనావుల్లా, ఏఓ లక్ష్మీనరసింహులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకే అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నకోట్ల, యర్రగుంటపల్లి, మొగలిచెట్లపల్లి గ్రామాల్లో గుడ్‌మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరించారు. పథకాల లబ్ధిని ఆరా తీశారు. అదే విధంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, సర్పంచ్ ఉదయ్‌కుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలి

నల్లమాడ: వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని కదిరి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, నల్లమాడ సీఐ నిరంజన్‌రెడ్డి సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక బస్టాండ్ కూడలిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. రోడ్డు మలుపులు, ఊరేగింపులున్న చోట వాహన చోదకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ముదిగుబ్బ: మండల పరిధిలోని మలకవేమల క్రాస్‌లో గురువారం పట్నం ఎస్ఐ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. లైసెన్స్‌తో పాటు రికార్డులను ఉంచుకోవాలన్నారు.

జగన్ చల్లగా ఉండాలి



ఈ ఫొటోలో కనిపిస్తున్న మహిళ పేరు సోమగుట్ట జయమ్మ. కుటుంబ సభ్యులతో కలిసి పాతబత్తలపల్లిలో నివాసం ఉంటోంది. ఈమె కుటుంబానికి వైఎస్సార్ ఆసరా కింద రూ.16,694, వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రూ.38,500, వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా రూ.82,000, వైఎస్సార్ పంటల బీమా ద్వారా రూ.25,401, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.4,757 మొత్తం రూ.1,67,352 లబ్ధి చేకూరింది. సీఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలు బాగున్నాయని జయమ్మ హర్షం వ్యక్తం చేసింది. మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని కోరుకొంటున్నట్లు తెలిపింది. పేదల మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉంటుందని పేర్కొంది.

- పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయి
- ఆయనే సీఎంగా కొనసాగాలి
- గడప గడపకూ మన ప్రభుత్వంలో లబ్ధిదారుల హర్షం



నల్లమాడ: సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



రాప్తాడు: పథకాల కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

నల్లమాడ: అడగకుండానే అన్నీ ఇస్తున్నారు.. సంక్షేమ పథకాలతో మాలాంటి పేదోల జీవితాల్లో వెలుగులు నింపారు.. మా రాజు సల్లగుండ అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని లబ్ధిదారులు ఆశీర్వదించారు. గురువారం పాతబత్తలపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని కే.బత్తలపల్లి, పాతబత్తలపల్లి, ఆదిఆంధ్రపల్లి, చెంద్రాయుడిపల్లి, ఎస్.ఎనుమలవారిపల్లి క్వార్టర్స్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. సమస్యలు తెలియజేస్తే అధికారుల ద్వారా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వృద్ధులు, రైతులు, మహిళలు స్పందిస్తూ పథకాలు సకాలంలో సక్రమంగా అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో పింఛన్ కోసం కూడు, నీళ్లు లేకుండా రోజుల తరబడి పడిగాపులు కాసేవాళ్లం.. జగన్ వచ్చాక పొద్దుపుట్టకనే వలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్ డబ్బులు ఇస్తున్నారు నాయనా.. చాలా మంచి పని చేశారు అని వృద్ధులు ఎమ్మెల్యేకు తెలిపారు. మున్ముందు కూడా మా మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కులమత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గానికి 25 వేల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరూ ఇళ్లు నిర్మించుకోవాలని కోరారు. అనంతరం జగనన్న ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీడీ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సూర్యచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయి నాయక్, నాయకులు నరసింహమూర్తి, అంజినాయక్, ఎస్.గంగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నారపరెడ్డి, క్రిష్ణవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, పురుషోత్తం రెడ్డి, జగన్నాథరెడ్డి, కుళ్లాయిరెడ్డి, అశోక్, అంజి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఏ కష్టమొచ్చినా నాతో చెప్పండి

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: 'అమ్మా నేను మీ బిడ్డను... మీకు ఏ సమస్యలున్నా నాతో చెప్పండి.. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా..' అంటూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వృద్ధులు, మహిళలు, గ్రామస్తులకు భరోసా కల్పించారు. గురువారం మండలంలోని రాప్తాడు పంచాయతీలోని గంగలకుంటలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డితో కలిసి 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపలోనూ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వాదించాలని కోరారు.

టీడీపీ హయాంలో ప్రజలకేం చేశారు?: ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకంటే ప్రజలకు ఎక్కువ మేలు చేకూర్చి రాష్ట్రాన్ని వైఎస్ జగన్ అభివృద్ధి పథంలో నడుపుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. 2014–19 కాలంలో ప్రజలకేం చేశారో టీడీపీ నాయకులు చెప్పాలని సవాల్ విసిరారు.

18 నెలల్లోనే గంగలకుంట చెరువుకు నీళ్లిచ్చాం: 2017 డిసెంబర్ 13న రాప్తాడులో జరిగిన బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గంగలకుంట చెరువుకు నీరిచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 2014లో ఎన్నికల్లోనూ తనను గెలిపిస్తే గంగలకుంట చెరువును నీటితో నింపుతానంటూ పరిటాల సునీత చెప్పి గెలిచిన తర్వాత మాట తప్పి తమ నైజాన్ని ప్రకటించడంతో 2019 ఎన్నికల్లో తమ కుమారుడు పరిటాల శ్రీరామ్‌ను చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. మండలంలోని గొందిరెడ్డిపల్లి పీఏబీఆర్ ధర్మవరం కుడికాలువ నుంచి గంగలకుంట చెరువు వరకు దాదాపు 4 కిలో మీటర్లు మేర రూ.2 కోట్లు సొంత నిధులు వెచ్చించి, సప్లయ్ చానల్ ఏర్పాటు చేసి, అధికారంలోకొచ్చిన 18 నెలల్లోనే నీరు అందించామన్నారు. ఏటా గంగలకుంట చెరువుకు సాగు నీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, హౌసింగ్ ఏఈ దేవరకొండ రామ్మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ గవ్వల పరంధామ, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆదినారాయణ, ఎస్సీ మండల కన్వీనర్ నారాయణ స్వామి, ఆకుతోటపల్లి సర్పంచు చిట్రా గురుప్రసాద్, స్థానిక నాయకులు చిట్రా వెంకటరాముడు, చిట్రా వెంకటేష్, కపాడం ఈశ్వరయ్య, డీలర్ రామలింగమయ్య, సాకే చంద్ర, జయన్న తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయాలి



మార్కెట్ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

ధర్మవరం: అధునాతనంగా నిర్మిస్తున్న కాయగూరల మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశించారు. పట్టణంలోని కాయగూరల మార్కెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న కాంప్లెక్స్ పనులను గురువారం సాయంత్రం పరిశీలించారు. గతంలో కూరగాయలు పెట్టుకున్న వ్యాపారులకు కాంప్లెక్స్‌లో గదుల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. త్వరగా గదులకు రంగులు వేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు.

నియామక పత్రాల అందజేత

ధర్మవరం అర్బన్: నియోజకవర్గంలో ఇటీవల అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయం తెలిసిందే. గురువారం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తన నివాసంలో నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మి పాల్గొన్నారు.

వృద్ధురాలికి తీవ్ర గాయాలు

ధర్మవరం: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నడుచుకుంటూ వెళుతున్న ఓ వృద్ధురాలికి గురువారం రాత్రి తీవ్ర గాయాలయ్యాయి. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. బెంగళూరుకు చెందిన భాగ్యలక్ష్మి ధర్మవరంలో ఉన్న తన కుమార్తె అనితాలక్ష్మి ఇంటికి వచ్చింది.బస్టాండ్ సమీపంలో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక వైపు నుంచి ద్విచక్ర వాహనంలో గుర్తు తెలియని వ్యక్తి వేగంగా వచ్చి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలిని చికిత్స ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మంత్రి రోజాకు తేనీటి విందు

కదిరి టౌన్: గాండ్లపెంట మండలం కటారుపల్లిలో జరిగిన యోగి వేమన జయంతి ఉత్సవాలకు హాజరైన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజాకు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్ధారెడ్డి గురువారం తన నివాసంలో తేనీటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

ఘన స్వాగతం..

తనకల్లు: గాండ్లపెంట మండలం కటారుపల్లిలో యోగి వేమన జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కే రోజాకు చీకటిమానిపల్లి సమీపంలో ఉన్న మదరసా వద్ద ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, నల్లచెరువు ఎంపీపీ రమణారెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ రామ్‌దేశాయ్, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ కందా మల్లికార్జున, ఎంపీటీసీ మాధవరెడ్డి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ పూల శీన పాల్గొన్నారు.



మంత్రి రోజాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యేలు శంకరనారాయణ, సిద్దారెడ్డి

గాండ్లపెంట: మండలాన్ని యోగి వేమన గాండ్లపెంట మండలంగా పేరు మార్చి, పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి అవకాశాలను కల్పించాలని స్థానిక నాయకులు, గ్రామస్తులు మంత్రి ఆర్కే రోజాకు వినతిపత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కొత్తచెరువు: మండల పరిధిలోని మైలసముద్రం పంచాయతీలో శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 07:30 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.

తనకల్లులో..

తనకల్లు: మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా మందిరం నుంచి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

వెలిచలమల పంచాయతీలో రేపు..

ఎన్పీకుంట: మండల పరిధిలోని వెలిచలమల సచివాలయం పరిధిలో ఈనెల 21వ తేదీన ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఈటె రాము, ఎంపీడీఓ ఆదినారాయణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

అమడగూరు: గ్రామీణ ప్రాంతాల కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ అమరావతి పేర్కొన్నారు. గురువారం ఆమె చినగానిపల్లి, గుండువారిపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను తనిఖీ చేశారు. అనంతరం కూలీలతో మాట్లాడారు. వలసలను అరికట్టడానికే ప్రభుత్వం ఈ ఉపాధి పనులను కల్పిస్తోందన్నారు. చేసిన పనులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.

గృహ ప్రవేశాలు చేపట్టాలి

బత్తలపల్లి: జగనన్న లేఅవుట్‌లలో ఉగాదికి గృహ ప్రవేశాలు చేపట్టాలని హౌసింగ్ ఏఈ రాజశేఖర్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జగనన్న కాలనీల్లో జరుగుతున్న ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. కాలనీల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోతే వారి ఇంటి పట్టాలను రద్దు చేయాల్సి ఉంటుందన్నారు.

ఆర్థికసాయం అందజేత

కదిరి అర్బన్: ఎండీయూ ఆపరేటర్‌గా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాసరెడ్డి కుటుంబానికి గురువారం సత్యసాయి జిల్లా ఎండీయూ వాహన డ్రైవర్లు రూ.19 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ మొత్తాన్ని కుంట్లపల్లి గ్రామంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సూర్యశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, అశోక్‌కుమార్, ఓబులేసు, సురేష్, రాఘవరెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బేల్దారి మృతి

ముదిగుబ్బ: మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన బేల్దారి దామోదర్ (30) అప్పుల బాధతో ఈనెల 17వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు అతడ్ని చికిత్స నిమిత్తం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య రజని, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సచివాలయం మార్పునకు స్థల పరిశీలన

పుట్టపర్తి టౌన్: సచివాలయం మార్పునకు బుక్కపట్నం మండలం నార్శింపల్లి తండాలో గురువారం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి శివారెడ్డి పర్యటించారు. ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సచివాలయం మార్పునకు ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రయత్నించి ఆదేశాలు జారీ చేశారన్నారు. నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

ధర్మవరం: సచివాలయ ఉద్యోగులు భూముల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇటీవలే కలెక్టర్‌కు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి 08 రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. కలెక్టరేట్ కార్యాలయం ద్వారా సంబంధిత వివరాలు తెలపాలన్న ఉత్తర్వుల మేరకు సర్వేను పూర్తి చేయాలన్నారు. పట్టణంలో 08లో సర్వే నంబర్లు 508, 515–2, 532, 533–1, 533–2, 533–3 సర్వే వేగవంతం చేయాలని సూచించారు. సర్వే నంబర్లలో నివాస గృహాలు, కమర్షియల్, ఖాళీ స్థలాలు తదితర వివరాలను పూర్తి దశలో తెలపాలని ఆదేశించారు. ఆయా స్థలాలలో సర్వ హక్కు పత్రం కలిగించేందుకు ఆర్డీఓ తిప్పేనాయక్ కూడా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ సత్యనారాయణ, డీఈ వన్నూరప్ప, శివ పాల్గొన్నారు.

యోగి వేమనకు నివాళి



చెన్నేకొత్తపల్లి: యోగి వేమన చిత్రపటానికి పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గాండ్లపెంట: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆర్కే రోజా

ధర్మవరం/కొత్తచెరువు/నల్లచెరువు/నల్లమాడ/చెన్నేకొత్తపల్లి: ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో గురువారం యోగి వేమన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పలుచోట్ల ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వేమన గొప్పతనాన్ని వివరించారు. గాండ్లపెంట మండల పరిధిలోని కటారుపల్లి లో యోగి వేమన జయంతి ఉత్సవాలను పురస్కరించుకని ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి ఆర్కే రోజా ఏపీ రెడ్డి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి, ఉపాధ్యక్షులు మధుకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే కటారుపల్లి యోగి వేమన జయంతి ఉత్సవాలకు భారీగా తరలి వచ్చిన వారికి కదిరి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లమాడలో విద్యార్థులకు పద్య పఠన పోటీలు నిర్వహించి, విజేతలకు వేమన ట్రస్టు అనంతపురం వారు సమకూర్చిన సర్టిఫికెట్లు, మెడల్స్, వేమన పుస్తకాలు అందజేశారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

పుట్టపర్తి అర్బన్: నగర పంచాయతీ పరిధిలోని ప్రశాంతి గ్రామం వద్ద ఉన్న సత్యసాయి విమానాశ్రయం ఎదురుగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రం పక్కన ఉన్న స్థలంలో కొంత మంది చేపట్టిన అక్రమ నిర్మాణాలను అధికారులు గురువారం అడ్డుకున్నారు. పుట్టపర్తి రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 666లో ఉన్న భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతుండటంతో ఐసీడీఎస్ అధికారులు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం ఆర్డీఓ భాగ్యరేఖ, తహసీల్దార్ నవీన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వీఆర్‌ఓ మనోహర్ తదితరులు స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణాలను అడ్డుకుని జేసీబీని పంపించేశారు. ఇకపై అంగన్‌వాడీ కేంద్రం పక్కన ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాన్ని సచివాలయం, మార్కెట్, అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించినట్లు చెప్పారు. అనుమతులు లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు చేపడితే కూల్చి వేస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న అధికారులు

సంక్షిప్త సమాచారం

ఘనంగా గోదా రంగనాథుడి తిరు కల్యాణం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ఆర్యవైశ్య కొత్త సత్రంలో గురువారం శ్రీరామ భజన మందిరం ఆధ్వర్యంలో గోదా రంగనాథుడి తిరు కల్యాణోత్సవాన్ని వేదమంత్రాల నడుమ అర్చకులు నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కల్యాణ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు.


పని దినాలు పూర్తి చేయించండి

కనగానపల్లి: గ్రామాల్లో ఉపాధిహామీ పనులు విరివిగా చేపట్టి, కూలీల పనిదినాలను పూర్తి చేయించాలని ఎంపీడీఓ లక్ష్మీనారాయణ సిబ్బందిని ఆదేశించారు.గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమావేశమై పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులపై సమీక్షించారు. 2022–23 ఆర్థిక సంవత్సరం మార్చి 31 తేదీకి ముగుస్తుందని, ఉపాధిహామీ కూలీల వంద రోజులు పని దినాలను ఆలోపు పూర్తి చేయించాలన్నారు. సమావేశంలో ఏపీఓ సుధాకర్, ఈసీ సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌కార్డు అప్‌డేట్ చేసుకోండి

బత్తలపల్లి: పదేళ్ల కిందట ఆధార్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరూ అప్‌డేట్ చేసుకోవాలని ఎంపీపీ గుర్రం వనజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని తంబాపురం, సంజీవపురం గ్రామ సచివాలయాల్లో ఆధార్ నమోదు కేంద్రాలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటి వరకు బత్తలపల్లి గ్రామ సచివాలయంలో మాత్రమే ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మరో రెండు ఆధార్ నమోదు కేంద్రాలను తంబాపురం, సంజీవపురం గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధార్ నమోదు కేంద్రంలో అధికారులు చెప్పినట్లు సంబంధిత పత్రాలను, మండల అధికారుల సంతకాలు ఉండాలన్నారు. లేనిపక్షంలో అలాంటి దరఖాస్తులను స్వీకరించరన్నారు. కార్యక్రమంలో సర్పంచు సానే జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, నాయకులు రాంభూపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో లాభాలు



ఇనగలూరులో క్వినోవా పంటను పరిశీలిస్తున్న ఏడీఏ సత్యనారాయణ

ఓడీ చెరువు: చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని కదిరి ఏడీఏ సత్యనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని ఇనగలూరు, ఆకుతోటపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన చిరుధాన్యాల పంటలను మండల వ్యవసాయాధికారి ఇలియాజ్ మహమ్మద్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. చిరుధాన్యాలైన కొర్ర, క్వినోవా, పెసర, సజ్జ, మొక్కజొన్న పంటల సాగుతో మంచి లాభాలు పొందవచ్చన్నారు. తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో పంట చేతికి వస్తుందన్నారు. సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ–క్రాప్ చేయించుకోవాలన్నారు. ఈ ఏడాదిని జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రభుత్వం ప్రకటించిందని చిరుధాన్యాల సాగుకు రైతులను మొగ్గుచూపేలా రైతులకు సిబ్బంది ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఇనగలూరులో నిర్మిస్తున్న ఆర్బీకే నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే బడుగులకు న్యాయం



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సీనియర్ నాయకుడు చందు

రామగిరి: వైఎస్సార్‌సీపీతోనే బడుగులకు న్యాయం జరుగుతుందని పార్టీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చందు పేర్కొన్నారు. గురువారం మండలంలోని గరిమేకలపల్లి, తిమ్మాపురం, కుంటిమద్ది గ్రామాల్లో పర్యటించారు. గరిమేకలపల్లికి సంబంధించి ఫణి (35) అనారోగ్యంతో మృతిచెందగా వారికుటుంబాన్ని పరామర్శించారు. వారికి రూ.1.50 లక్ష, తిమ్మాపురంలో నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.లక్ష, కుంటిమద్దిలో పెద్దన్న కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రెన్న, జెడ్పీటీసీ నాగార్జున, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్, సర్పంచ్‌లు సిద్దన్న, రాజేష్ , ఓబిరెడ్డి, నరేంద్ర, రామ్మూర్తి, చెన్నకేశవరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, నర్సిరెడ్డి, ఎజ్జె ఆంజనేయులు, రామ్మోహన్, వెంకటరెడ్డి, రాజ శేఖర్‌రెడ్డి, చిన్నముత్యాలు, మల్లికార్జున, రామలింగారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.